అక్షర దర్బార్
voice of the people
విలేకరులు కావలెను
'అక్షర దర్బార్' దినపత్రికలో పనిచేసేందుకు ఉమ్మడి జిల్లాలోని
జిల్లా కేంద్రాలు, నియోజకవర్గ, మండల స్థాయి,
వరంగల్, హనుమకొండ, క్రైం విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్న వారు కింద ఉన్న మెయిల్, వాట్సాప్ కు దరఖాస్తు పంపగలరు.
9581856444 ceo@aksharadarbar.com

www.aksharadarbar.com
గురువారం 29, ఫిబ్రవరి 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంచిక :28 | సంపుటి :02 | పేజీలు : 04 | వెల : 05

ధరణి దరఖాస్తుల పరిష్కారానికి సదస్సులు..

- 1 నుంచి 9 వరకు నిర్వహణ
- గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతున్నాం..
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి..

03

ధరణి సమస్యలకు చెక్!

- అధికారాలు బదలాయింపు
- ప్రభుత్వ మార్గదర్శకాలు జారీ

రాష్ట్ర ప్రభుత్వం ధరణి పోర్టల్ విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. ధరణి పోర్టల్ సమస్యలు, పరిష్కారాలపై ఇప్పటికే కమిటీ వేసిన విషయం తెలిసిందే. తాజాగా ధరణి మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. ఈ పోర్టల్ సమస్యల పరిష్కారానికి అధికారాలను బదలాయించింది. ఇప్పటి వరకు జిల్లా కలెక్టర్ల వద్ద ఉన్న ధరణి పోర్టల్ అధికారాలు ఇప్పుడు తహసీల్దార్లు, ఆర్డీవోలు, జిల్లా స్థాయి అధికారులు, సీసీఎల్ఏలకు బదిలీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఏ స్థాయి అధికారికి ఎలాంటి అధికారాలు ఉంటాయో ఈ మార్గదర్శకాల్లో రాష్ట్ర సర్కార్ వెల్లడించింది.

- అక్షర దర్బార్, వరంగల్ ప్రధాన ప్రతినిధి

02

రేపు మేడిగడ్డకు గులాబీ దళం..

కాళేశ్వరంపై కాంగ్రెస్ కుట్రలను ప్రజలకు వివరించే ప్రయత్నం..

02

- కేటీఆర్ పర్యటనపై ఉమ్మడి వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్ నేతల విస్తృత స్థాయి సమావేశం..

కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ కుట్రలను బట్టబయలు చేసేందుకు గులాబీ దళం శుక్రవారం మేడిగడ్డకు వెళ్తున్నది. ఇందులో భాగంగా ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితోపాటు మాజీ ఎమ్మెల్యేలు, నగర మేయర్ గురువారం సమావేశమయ్యారు. జిల్లా నుంచి కూడా పార్టీ శ్రేణులతో కలిసి మేడిగడ్డ పర్యటనకు వెళ్లేందుకు కార్యాచరణ రూపొందించుకున్నారు. — అక్షర దర్బార్, మేడిగడ్డ

కాంగ్రెస్ కుట్రలను ప్రజలకు వివరిస్తాం..

04

- మేడిగడ్డ ప్రమాదం మొదటిది కాదు
- అనేక ప్రాజెక్టులకు గతంలోనే రిపేర్లు వచ్చాయి..
- అప్పటి ప్రభుత్వాలు మరమ్మతులు చేపట్టినయ్
- కానీ ప్రాజెక్టులను వదిలి పెట్టలేదు.. కాంగ్రెస్ కక్షపూరితంగా వ్యవహరిస్తోంది...
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



మేడారం హుండీ లెక్కింపు..

- అన్ని ఏర్పాట్లు చేసిన అధికారులు..
- సీసీ కెమెరాల నిఘాలో లెక్కింపు
- మొత్తం 518 హుండీలు
- పది రోజుల్లో పూర్తి

04

మెగా డీఎస్సీ..

- టీచర్ ఉద్యోగ అభ్యర్థులకు గుడ్ న్యూస్
- 11,062 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ
- గత ప్రభుత్వంలో 5,089 పోస్టులతో జారీ చేసిన నోటిఫికేషన్ రద్దు..

04

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

రేపు మేడిగడ్డకు
గులాబీ దళం..!

అక్షర దర్బార్, మేడిగడ్డ : కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ కుట్రలను బట్టబయలు చేసేందుకు గులాబీ దళం శుక్రవారం మేడిగడ్డకు వెళ్తున్నది. తుమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత తక్కువ అని కేంద్ర జలసంఘం పేర్కొంది. దీంతో అప్పటి బీఆర్ ఎస్ ప్రభుత్వం.. మేడిగడ్డ వద్ద నీటి లభ్యత ఎక్కువగా ఉండటంతో కాళేశ్వరం ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం కోసం మహారాష్ట్రతో వివాదం ఉన్నా సామరస్యంగా పరిష్కరించింది. కాళేశ్వరం అంటే కేవలం ఒక బ్యారేజీ కాదు. 15 రిజర్వాయర్లు, 21 పంప్హౌజ్లు, 203 కిలో మీటర్ల సొరంగాలు. అయితే, మేడిగడ్డలో 84 పిల్లర్లు ఉంటే 3 కుంగిపోయాయి. 3 పిల్లర్లు కుంగితే బ్యారేజీ మొత్తం కొట్టుకుపోయినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్నది. గతంలో ఫరక్కా బ్యారేజీలోనూ ఇలా జరిగింది. 1957లో కడెం ప్రాజెక్టే కొట్టుకుపోయింది. ప్రకాశం, ధవళేశ్వరం బ్యారేజీల్లోనూ సమస్యలు వచ్చాయి. అయితే, సీఎం రేవంత్ రెడ్డి తీరు చూస్తే కాళేశ్వరంపై కుట్ర చేస్తున్నట్లు అనిపిస్తోందని కేటీఆర్ ఆరోపిస్తున్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టులోని 3 బ్యారేజీలూ కొట్టుకుపోవాలనేది సీఎం ఆలోచన అని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపిస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వమే కుట్ర చేస్తోందని, ఇది ప్రజలకు తెలియజేసేందుకు బీఆర్ఎస్ శుక్రవారం ఛలో మేడిగడ్డ పర్యటనకు పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా ఉమ్మడి జిల్లాలో గురువారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితోపాటు మాజీ ఎమ్మెల్యేలు, నగర మేయర్ సమావేశమయ్యారు. జిల్లా నుంచి కూడా పార్టీ శ్రేణులతో కలిసి మేడిగడ్డ పర్యటనకు వెళ్లేందుకు కార్యాచరణ రూపొందించారు.

- **కాళేశ్వరంపై కాంగ్రెస్ కుట్రలను ప్రజలకు వివరించే ప్రయత్నం..**
- **ప్రాజెక్టుతో పెరిగిన భూగర్భ జలాలు**
- **కేటీఆర్ పర్యటన నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్ నేతల విస్తృత స్థాయి సమావేశం..**

ధరణి పోర్టల్‌పై కీలక నిర్ణయం

- **అధికారాలు బదలాయింపు**
- **ప్రభుత్వ మార్గదర్శకాలు జారీ**

అక్షర దర్బార్, హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ధరణి పోర్టల్ విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. ధరణి పోర్టల్ సమస్యలు, పరిష్కారాలపై ఇప్పటికే కమిటీ వేసిన విషయం తెలిసిందే. తాజాగా ధరణి మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. ఈ పోర్టల్ సమస్యల పరిష్కారానికి అధికారాలను బదలాయించింది. ఇప్పటి వరకు జిల్లా కలెక్టర్ల వద్ద ఉన్న ధరణి పోర్టల్ అధికారాలు ఇప్పుడు తహసీల్దార్లు, ఆర్డీవోలు, జిల్లా స్థాయి అధికారులు, సీసీఎల్ఏలకు బదిలీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఏ స్థాయి అధికారికి ఎలాంటి అధికారాలు ఉంటాయో ఈ మార్గదర్శకాల్లో రాష్ట్ర సర్కార్ వెల్లడించింది.

1 నుంచి ప్రత్యేక డ్రైవ్

ధరణి సమస్యలపై 17 రకాల మాడ్యుల్స్ కు సంబంధించి సవరింపుల కోసం వచ్చిన అప్లికేషన్ల సంఖ్య 2.45 లక్షలకు చేరుకుంది. ధరణి పోర్టల్లో సవరింపుల కోసం పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు సంఖ్య 2,45,037గా ఉంది. పట్టాదారు పాస్ పుస్తకాల్లో డేటా కరెక్షన్ కోసం లక్షకుపైగా అప్లికేషన్లు వచ్చాయని అధికారులు తెలిపారు. రికార్డుల అప్డేటేషన్ పేరుతో నిషేధిత జాబితా పార్ట్–బిలో 13.38 లక్షల ఎకరాలు ఉన్నాయి. అలాగే ఎలాంటి కారణాలు లేకుండా నిషేధిత జాబితాలో 5.07 లక్షల ఎకరాలు ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు మార్చి 1 నుంచి మార్చి 9 వరకు ధరణి సమస్యల పరిష్కారానికి రెవెన్యూ శాఖ ప్రత్యేక డ్రైవ్ ను నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.

సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్ ముఖ్య నాయకులు

కేటీఆర్ మేడిగడ్డ పర్యటనపై
విస్తృత స్థాయి సమావేశం

అక్షర దర్బార్, వరంగల్: భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు కాళేశ్వరం ప్రాజెక్టు మేడిగడ్డ పర్యటన నేపథ్యంలో గురువారం మాజీ మంత్రి, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్వగృహంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీ పసునూరి దయాకర్, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు గండ్ర వెంకట రమణా రెడ్డి, చల్లా ధర్మారెడ్డి, పెద్ది సుదర్శన్ రెడ్డి, అరూరి రమేష్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు, వరంగల్ జెడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి, మేయర్ గుండు సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

గ్రేటర్ ఇన్చార్జీ కమిషనర్‌గా
ప్రావీణ్యకు అదనపు బాధ్యతలు

అక్షర దర్బార్, వరంగల్ : గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఇన్చార్జీ కమిషనర్ గా వరంగల్ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్యకు ప్రభుత్వం అదనపు బాధ్యతలు అప్పగించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. జీడబ్ల్యూఎంసీ కమిషనర్ గా పని చేసిన రిజ్వాన్ భాషా కొద్ది రోజుల కింద జనగామ జిల్లా కలెక్టర్ గా బదిలీ అయిన విషయం తెలిసిందే. ఆయన స్థానంలో గ్రేటర్ కమిషనర్ గా ప్రభుత్వం ఇంకా ఎవరిని నియమించలేదు.

పదో తరగతి విద్యార్థినులతో కలెక్టర్ భవేష్ మిశ్రా

పదో తరగతి విద్యార్థులకు
కలెక్టర్ పాఠాలు..

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి : నిత్యం విధి నిర్వహణలో బిజీగా ఉండే కలెక్టర్ ఉపాధ్యాయుడిగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించాడు. పరీక్షలంటే బయపడొద్దని విద్యార్థుల్లో మనో ధైర్యాన్ని నింపారు. వివరాల్లోకి వెళ్తే.. గణపురం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను గురువారం భూపాలపల్లి కలెక్టర్ భవేష్ మిశ్రా ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్లో మౌలిక వసతులపై ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పదో తరగతి విద్యార్థినులకు పాఠాలు బోధించారు. పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ పాఠశాలల విభాగ జిల్లా అధికారి కిషన్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి లేకుండా చూస్తాం..

- భూపాలపల్లిని మున్సిపాలిటీని అభివృద్ధిలో ఆదర్శంగా నిలుపుతా
- ప్రభుత్వ భూమి ఖబ్జాదారులపై చర్యలు
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : భూపాలపల్లి నియోజకవర్గం, మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు వేసవిలో నీటి ఎద్దడి లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. గురువారం సెగ్గంపల్లి ప్రభుత్వ పాఠశాల నూతన ప్రహరీని ఎమ్మెల్యే ప్రారంభించారు. అదేవిధంగా వేశాలపల్లిలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణ రావు మాట్లాడుతూ నియోజకవర్గంలో బోర్ల మరమ్మతు, నూతనంగా బోర్లను వేయించడంతో పాటు అదనపు పైప్ లైన్లను వేయించి నీటి ఎద్దడి లేకుండా అన్ని చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మున్సిపాలిటీలో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి పనులు చేపట్టి ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు. మున్సిపాలిటీ పరిధిలో ఉపాధి కోసం డబ్బాలు వేసుకొని జీవనం గడుపుతున్న చిరు వ్యాపారుల జోలికి వెళ్లకుండా, అదే సమయంలో కొందరు ఆక్రమించుకొని డబ్బాలు వేసి కిరాయికి ఇస్తున్న వారిపై తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ , మున్సిపల్ కమిషనర్ ను కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్ ఇర్ఫాన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్లూరి సమ్మయ్య, బుర్ర కొమురయ్య, ఆకుల మహేందర్, గురుజాల రవి తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ కార్మికులను సన్మానిస్తున్న తోటి కార్మికులు

రిటైర్డ్ కార్మికులకు సన్మానం..

అక్షర దర్బార్, భూపాలపల్లి : భూపాలపల్లి ఏరియాలో ఉద్యోగ విరమణ చేసిన సింగరేణి కార్మికులను గురువారం అధికారులు, తోటి కార్మికులు, నాయకులు ఘనంగా సన్మానించారు.

నీటి శుద్ధీకరణలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

పంపు హౌస్ ను పరిశీలిస్తున్న కలెక్టర్

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : నీటి శుద్ధీకరణలో నాణ్యతా ప్రమాణాలు పాటించి ప్రజలకు స్వచ్ఛమైన సురక్షిత తాగునీరు అందించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఆర్ డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. గురువారం గణపురం మండలం గాంధీనగర్ లో నిర్మించిన వాటర్ గ్రిడ్ పంపు హౌస్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పంప్ హౌసులోని నీటి సామర్థ్యత, పంపింగ్, నీటి శుద్ధీకరణ ప్రక్రియ, నీటి ప్రమాణాలను పరీక్ష చేసే విధానాన్ని కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. వేసవిలో నీటి ఎద్దడి నివారణకు ముందస్తుగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్ డబ్ల్యూఎస్ ఈఈ మణిక్యరావు, ఈఈ నిర్మల, గ్రిడ్ ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ సమావేశాన్ని విజయవంతం చేయాలి

అక్షర దర్బార్, మల్హర్ : మహాదేవపూర్ మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించనున్న ఎమ్మార్పీఎస్ మంథని డివిజన్ స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు కేశారపు నరేశ్ మాదిగ పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని కొయ్యూర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు బట్టు విజయ్ మాదిగ, పెద్దపల్లి పార్లమెంట్ ఇంచార్జి కల్వల శరత్ కుమార్ మాదిగ హాజరుకానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బెల్లంపల్లి సురేష్ మాదిగ, చిరంజీవి మాదిగ, సమ్మయ్య మాదిగ, దుర్గయ్య మాదిగ, సిద్దు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ధరణి దరఖాస్తుల పరిష్కారానికి సదస్సులు

- 1 నుంచి 9 వరకు నిర్వహణ
- గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతున్నాం
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి

అక్షర దర్బార్, హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూశాఖ, ధరణికి సంబంధించి గత ప్రభుత్వంలో వచ్చిన 2.45 లక్షల దరఖాస్తులు పెండింగులో ఉన్నాయని, వీటి పరిష్కారానికి మార్చి 1 నుంచి 9 వరకు ఎమార్వో స్థాయిలో సదస్సులు నిర్వహించనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ధరణి దరఖాస్తుల పరిశీలన సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గత ప్రభుత్వం కుట్రపూరితంగా తీసుకొచ్చిన ధరణితో ప్రజలు అవస్థలు పడుతున్నారని అన్నారు. ధరణితో ఎన్నో రైతు కుటుంబాలు ఛిన్నాభిన్నం అయ్యాయని, లక్షలాది ఎకరాలు ధరణి పేరుతో మాయం చేశారని పేర్కొన్నారు. గత ప్రభుత్వ పెద్దలే ధరణి దందాలకు అండదండగా నిలిచారని విమర్శించారు. ధరణిపై నమోదు చేసిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించుటకు ప్రత్యేక రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేశామని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను మేము సరిదిద్దుతున్నామని అన్నారు. ధరణిపై కూడా శ్వేత పత్రం విడుదల చేయబోతున్నామని పొంగులేటి ప్రకటించారు.

సేవాలాల్ జయంతి ముగింపు వేడుకల్లో పాల్గొన్న మంత్రి సీతక్క

సేవాలాల్ చూపిన మార్గాన్ని అనుసరించాలి

రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క

అక్షర దర్బార్, ములుగు : సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంలో నడుస్తూ, ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ 18వ శతాబ్దంలోనే అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలోనూ ఎన్నో అవరోధాలను అధిగమిస్తూ సేవాలాల్ మహారాజ్ సంఘ సంస్కర్తగా పని చేశారని అన్నారు. మాజీ ఎంపీ సీతారాం నాయక్, మాజీ గ్రంథాలయ ఛైర్మన్ పోరిక గోవింద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు మంత్రి పరామర్శ..

అక్షర దర్బార్, ఏటూరునాగారం : వెంకటాపూర్ మండలం బూర్గుపేట గ్రామానికి చెందిన బినవేని శ్రీలత, ఆనందపూర్ గ్రామానికి చెందిన గుమ్మడి లక్ష్మీ, ఆకులవారిపల్లికి చెందిన ఆకుల శ్రీనివాస్ ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబాలను పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్ గురువారం కలిసి పరామర్శించారు. వారివెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు

తహసీల్దారుకు సన్మానం

అక్షర దర్బార్, మల్హర్ : మల్హర్ మండల తహసీల్దారుగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన కె.రవి కుమార్ ను నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జిల్లా ఉపాధ్యక్షుడు ముడితనపెల్లి ప్రభాకర్, మంథని నియోజకవర్గ సభ్యుడు ఊట్నూరి శ్రావణ్ కుమార్ తాడిచర్ల తహసీల్దార్ కార్యాలయం లో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.

విద్యార్థులకు స్టేషనరీ బహూకరణ

అక్షర దర్బార్, పరకాల : శాయంపేట మండలం పెద్దకోడేపాక ఉన్నత పాఠశాలలో ఎన్నారై కొండ ప్రభాకర్, కృపాకర్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు గురువారం పరీక్ష ప్యాడ్స్, జామెట్రీ బాక్సులు, పెన్నులు అందజేశారు. అనంతరం హెచ్ఎం కాసర్ల చంద్రమౌళి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అబు ప్రకాశ్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టేషనరీని అందజేస్తున్న దాతలు

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

మేడారం హుండీల
లెక్కింపు షురూ..

- సీసీ కెమెరాల నిఘాలో లెక్కింపు
- మొత్తం 518 హుండీలు
- పది రోజుల్లో పూర్తి..
- మొదటి రోజు 134 హుండీల లెక్కింపు
- రూ.3 కోట్ల 15లక్షల 40 వేల ఆదాయం

అక్షర దర్బార్, హన్మకొండ : మేడారం హుండీల లెక్కింపు ప్రక్రియను అధికారులు గురువారం చేపట్టారు. ఈ మేరకు హనుమకొండలోని టీటీడీ కళ్యాణ మండపంలో లెక్కింపు ప్రక్రియను ప్రారంభించారు. పదిరోజుల పాటు కొనసాగనున్న లెక్కింపునకు పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. లెక్కింపు కేంద్రంలో సీసీ కెమెరాలు, భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొత్తం 518 హుండీలను లెక్కించనున్నట్లు అధికారులు తెలిపారు. కాగా, మొదటి రోజు 134 హుండీలను లెక్కించగా రూ. 3కోట్ల 15 లక్షల 40వేల ఆధాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈసారి మేడారం జాతర ఆదాయం గత జాతర కంటే పెరుగుతుందని అధికారులు అంచనా వేశారు.

హుండీల్లో నకిలీ నోట్లు..

మేడారం జాతర హుండీల్లో నకిలీ నోట్లు దర్శనమిచ్చాయి. అంబేద్కర్ ఫొటోతో ఉన్న ఆరు రూ.100 నకిలీ నోట్లను సిబ్బంది గుర్తించారు.

నోటిఫికేషన్ ను విడుదల చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

11,062 పోస్టులతో
మెగా డీఎస్సీ..

- నోటిఫికేషన్ విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డి
- గతం కంటే డబుల్ పోస్టులు
- మార్చి 4 నుంచి ఏప్రిల్ 3 వరకు దరఖాస్తుల స్వీకరణ
- ఏప్రిల్ 2 వరకు ఫీజు చెల్లించే అవకాశం
- 18 నుంచి 46 ఏండ్లలోపు అభ్యర్థులు అర్హులు
- 11 కేంద్రాల్లో ఆన్ లైన్ లో పరీక్షలు నిర్వహణ

అక్షర దర్బార్, హైదరాబాద్ : తెలంగాణలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం మెగా డీఎస్సీ నోటిఫికేషన్విడుదలైంది. 11,062 పోస్టులతో కొత్త నోటిఫికేషన్ను ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి గురువారం విడుదల చేశారు. వాటిలో స్కూల్అసిస్టెంట్ 2629, భాషా పండితులు 727, పీఈటీలు 182, ఎస్జీటీలు 6,508, ప్రత్యేక కేటగిరీలో స్కూల్అసిస్టెంట్లు 220, ఎస్జీటీలు 796 పోస్టులున్నాయి. దరఖాస్తుల గడువు నియమ నిబంధనలను వెల్లడించారు. మే లేదా జూన్లో 10 రోజుల పాటు ఆన్లైన్విధానంలో పరీక్షలు నిర్వహించే అవకాశం ఉంది. కొత్త నోటిఫికేషన్కు నిర్ణయించిన ప్రభుత్వం, గతేడాది సెప్టెంబరు 6న 5089 పోస్టులతో జారీ చేసిన డీఎస్సీ ప్రకటన రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. సమగ్రంగా మరో కొత్త నోటిఫికేషన్జారీ చేస్తామని అందులో పేర్కొంది. పాత దరఖాస్తులు చెల్లుబాటులో ఉంటాయని, నూతన డీఎస్సీకి వాటిని పరిగణనలోనికి తీసుకుంటామని పాఠశాల విద్యాశాఖ కమిషనర్వెల్లడించారు. పాత అభ్యర్థులు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది..

ఎస్టీపీ నిర్మాణ
పనులను ప్రారంభించండి

నగర మేయర్ గుండు సుధారాణి

అక్షర దర్బార్, వరంగల్ : మురుగు నీటి శుద్ధీకరణ కేంద్రం (ఎస్టీపీ) నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. గురువారం బల్దియా పరిధిలోని 29వ డివిజన్ రామన్న పేటలో బల్దియా సహకారంతో ఆస్కి ఆధ్వర్యంలో ప్రయోగాత్మకంగా (పైలట్ బేస్) ఏర్పాటు చేయనున్న ఎస్టీపీ నిర్మాణ స్థలాన్ని మేయర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అమృత్ పథకంలో భాగంగా రామన్నపేట ప్రాంతంలో పైలట్ బేస్ గా ఎస్టీపీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి రోజు 1500 లీటర్ల మురుగు నీటిని శుద్ధి చేస్తుందని, ఏడాది పాటు ట్రయల్ రన్ నిర్వహిస్తారని, ప్రక్రియ విజయవంతమైతే మిగితా డివిజన్లలో ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో ఆస్కి ప్రతినిధులు డాక్టర్ రాజ్ మోహన్ రెడ్డి, అవినాష్, ఓం ప్రకాష్, ఆగ్రో మార్ఫ్ ప్రతినిధి డాక్టర్ ఆకాంక్ష అగర్వాల్, స్థానికులు షఫీ, శ్రీరాముల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పీఎస్ ను తనిఖీ చేసిన సీపీ..

రికార్డులను పరిశీలిస్తున్న సీపీ అంబర్ కిషోర్ ఝా

అక్షర దర్బార్, హనుమకొండ: వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం మడికొండ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సాయంత్రం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న ఆయన రిజిస్టర్లను పరిశీలించారు. పెండింగ్ కేసులతో పాటు, నేరాలు, శాంతి భద్రత నియంత్రణ కోసం ముందుస్తుగా తీసుకుంటున్న చర్యలపై పోలీస్ కమిషనర్ సంబంధిత ఎస్సైని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శాఖాపరమైన సమస్యలపై పోలీస్ బాస్ సిబ్బందితో మాట్లాడారు.

ఎస్టీపీ నిర్మాణ స్థలాన్ని పరిశీలిస్తున్న మేయర్ గుండు సుధారాణి

సీఎంకు ప్రత్యేక కృతజ్ఞతలు

అక్షర దర్బార్, దుగ్గొండి : ఎన్నికల హామీల్లో భాగంగా మెగా డీఎస్సీ ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డికి నిరుద్యోగుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా కోటి ఆశలతో ఎదురు చేస్తున్న నిరుద్యోగుల కోసం ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి బుర్ర వెంకటేశంకు, ఎడ్యుకేషన్ డైరెక్టర్ దేవసేనకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రశాంత్, వినయ్, ప్రమోద్, కార్తీక్, కుమార్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

మేడిగడ్డ ప్రమాదం మొదటిది కాదు

- అనేక ప్రాజెక్టులకు గతంలోనే రిపేర్లు వచ్చాయి
- అప్పటి ప్రభుత్వాలు మరమ్మతులు చేపట్టినయ్
- కానీ ప్రాజెక్టులను వదిలి పెట్టలేదు
- కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష్యపూరితంగా వ్యవహరిస్తోంది..
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

అక్షర దర్బార్, హైదరాబాద్ : సాగునీటి ప్రాజెక్టుల్లో మేడిగడ్డ ప్రమాదం మొదటిది కాదని, గతంలో అనేక ప్రాజెక్టులు మరమ్మతుకు గురయ్యాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు ప్రభుత్వాలు వెంటనే దిద్దుబాటు చర్యలు తీసుకోవాలి. రిపేర్లపైన, ఇంజనీరింగ్ పరిష్కారాల దిశగా కార్యచరణ ఉండాలి. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రమాదంపై ఇప్పటికైనా ఎన్డీఎస్ఏ కనీసం ఒక్క శాంపిల్ అయినా తీసుకున్నదా... మరి రిపోర్టు ఎప్పుడో వస్తుందో మంత్రి ఉత్తమ్ చెప్పాలి. అదరా బాదరాగా ఎన్డీఎస్ఏ రిపోర్టు తయారైంది. అందుకే ప్రభుత్వం కన్నా మీడియాకే ముందు చేరింది. కేవలం రెండు రోజుల్లోనే ఎన్నికల ప్రయోజనం కోసం తయారైన నివేదిక అది. అప్పటి మా ప్రభుత్వం సమాచారం, నివేదికలు ఇవ్వకుంటే మరి ఎన్డీఎస్ఏ సమగ్రమైన రిపోర్టు ఎలా ఇచ్చిందో చెప్పాలి. బీజేపీ అధ్వర్యంలోని కేంద్ర సంస్థలపై కాంగ్రెస్ మంత్రి ఉత్తమ్ కు అంత నమ్మకం ఎందుకు కేవలం తమకు అనుకూలంగా ఉన్నందుకేనా అని విమర్శించారు. రైతాంగాన్ని అదుకోవాలన్న సెన్సు, కామన్ సెన్సు ప్రభుత్వానికి లేదని మండిపడ్డారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి బ్యారేజీకి, రిజర్వాయర్ కు మధ్య తేడా తెలియదని ఎద్దేవా చేశారు. మా సలహాలు వద్దంటే నిపుణుల కమిటీ వేయండి.. నాలుగు నెలల్లో కాఫర్ డ్యాం కట్టి మరమ్మతులు చేయించండి అని సలహా

ఇచ్చారు. మాపై కక్షపూరితంగా వ్యవహరిస్తామంటే... వ్యవహరించండి, కానీ రైతులకు నీళ్లు ఇవ్వండి అని స్పష్టం చేశారు. కాళేశ్వరం విషయంలో మా సలహాలు వద్దు అనుకుంటే నిపుణుల సలహాలు తీసుకొండని, ఒక వైపు కాలేశ్వరం విఫలం అంటూనే హైదరాబాదుకు నీళ్లు ఇస్తామని అంటున్నారని, కాంగ్రెస్ నాయకులు కన్ ఫ్యూజన్ లో ఉన్నారని ఎద్దేవా చేశారు.